**102** **III**

Total No. of Questions – 16
Total No. of Printed Pages – 4

Regd. No. | | | | | | | | | | |

**Part - II**
**TELUGU, Paper – I**
**(Second Language)**

*Time : 3 Hours ]* *[ Max. Marks : 100*

గమనిక : ప్రశ్నపత్రము ప్రకారము సమాధానములను వరుస క్రమంలో వ్రాయండి.

I. ఈ క్రింది పద్యములలో ఒక దానికి పాదభంగము లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం రాయండి. **1 × 6 = 6**

(1) తను హృద్భాషల - - - - - - - - సత్యంబు దైత్యోత్తమా.

(2) ఆపదలందు ధైర్యగుణ - - - - - - సజ్జనాళికిన్.

II. ఈ క్రింది ప్రశ్నలలో ఒక దానికి **20** పంక్తులలో సమాధానం రాయండి. **1 × 6 = 6**

(1) కర్ణుని రూప రేఖలు – పరాక్రమము వివరించండి.

(2) సంక్రాంతిని గూర్చిన వర్ణనను వివరించండి.

III. ఈ క్రింది ప్రశ్నలలో ఒక దానికి **20** పంక్తులలో సమాధానం రాయండి. **1 × 6 = 6**

(1) దుర్గాబాయి దేశ్‌ముఖ్ జీవిత చరిత్రను తెలియజేయండి.

(2) దారికడ్డంగా పడుకున్న పులి వృత్తాంతమును వివరించండి.

IV. ఈ క్రింది ప్రశ్నలలో **రెండింటికి 15** పంక్తులలో సమాధానం వ్రాయండి. **2 × 4 = 8**

(1) శబ్ద సందేశం కథలో నాగమణి కుటుంబాన్ని విడిచి జెడ్డా వెళ్ళడానికి గల ఆర్థిక పరిస్థితులను వివరించండి.

(2) 'పల్లెబడి' కథలోని విద్యార్థుల కొంటె మనస్తత్వాన్ని రచయిత ఎలా చిత్రించాడు ?

(3) నిజమైన మనుషులు కథలో పంతులు గారి పెద్దమనసును తెలపండి.

(4) చదువుకునే వయసులో ఆనందం విశ్వనాథం మధ్య ఉన్న స్నేహాన్ని చిత్రించండి.

V. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. 2 × 3 = 6

(1) విలసిల్లగ దాల్చు మూడు విధముల పేర్మిన్,

(2) తారడ వినుండుట మేలు నిశాచ రాగ్రణీ.

(3) సంఘ సంస్కరణ ప్రయాణ పతాకగాన్.

(4) నైతిక ధాన్య బీజములు నాటి ప్రశాంతి ఫలంబు లిత్తువో.

VI. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానములు వ్రాయండి. 2 × 3 = 6

(1) ప్రహ్లాదుని మీద గురువుకు ఎందుకు కోపం వచ్చింది ?

(2) నిపుణ మతుల నిశ్చయ గుణాన్ని తెలుపండి.

(3) సంక్రాంతి పండుగనాడు వేసే భోగిమంటల అంతర్యం తెలియజేయండి.

(4) నిజాయితీ, నాయకత్వ లక్షణాలను కవి ఏ విధంగా వ్యక్తీకరించాడు.

VII. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. 2 × 3 = 6

(1) కిరాతుని చూచిన లఘు పతనకం ఏమనుకుంది ?

(2) అత్తెసరు–జన నిరుక్తి గూర్చి వివరించండి.

(3) మాతృభాష అభిమానాన్ని ఎలా చాటుకోవాలో తెల్పండి ?

(4) ద్విపద ఛందస్సు విశేషాలు తెలుపండి.

VIII. ఈ క్రింది వానిలో రెండింటికి సమాధానాలు వ్రాయండి. (పాఠ్యాంశ కవులు / రచనలు) 2 × 3 = 6

(1) గురజాడ రచనలను పేర్కొనండి.

(2) అలిశెట్టి ప్రభాకర్ కవితా శైలిని పేర్కొనండి.

(3) గడియారంవారి సాహిత్య సేవను తెలపండి.

(4) అందె వెంకట రాజంగారి రచనలను తెలుపండి.

IX. ఈ క్రింది లేఖలలో ఒక దానికి జవాబు వ్రాయండి. 1 × 5 = 5

(1) మీ కళాశాలలో జరుపుకున్న వార్షికోత్సవం గురించి మిత్రునికి లేఖ రాయండి.

(2) మీ క్షేమ సమాచారము విద్యాభ్యాసమును గూర్చి తల్లిదండ్రులకు లేఖ రాయండి.

X. ఈ క్రింది పదములలో నాల్గింటిని విడదీసి సంధి పేరు, సూత్రము వ్రాయండి. $4 \times 3 = 12$

(1) అథమాన్వయము (2) దండోపాయము (3) సుఖపుష్టిసేయు

(4) మొలకెత్తు (5) తిమిరౌఘ (6) శాల్యోదనము

(7) పాల్పగు (8) ఎట్లైన

XI. ఈ క్రింది పదములలో నాల్గింటికి విగ్రహ వాక్యాలు వ్రాసి, సమాసముల పేర్లు తెలపండి. $4 \times 2 = 8$

(1) రణ సన్నద్ధుడు (2) రోగబీజములు (3) వృషగర్భములు

(4) తేనెపలుకులు (5) గాఢాంధకారము (6) పాట్లకూడు

(7) కోటివిద్యలు (8) అచ్యుతుడు

XII. ఈ క్రింది అంశాలలో ఒక దానిని గూర్చి సాధారణ వ్యాసం రాయండి. $1 \times 5 = 5$

(1) లలిత కళలు (2) మాతృభాష (3) దేశభక్తి

XIII. ఈ క్రింది ఆంగ్ల వాక్యములను తెలుగు లోనికి అనువదించండి. $5 \times 1 = 5$

(1) Writing was known in India over 4000 years ago.
(2) Some students came late to the class.
(3) A Doctor who treats your heart is called a Cardiologist.
(4) Take care of your health.
(5) My brother bought Ten Telugu Books at the book fair.

XIV. ఈ క్రింది గద్యాన్ని చదివి, దిగువ ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. $5 \times 1 = 5$

పేరడీ :

ఏదైనా ఒక పద్యాన్ని, కవితని, లేదా కావ్యాన్ని అధిక్షేపిస్తూ హేళనగా హాస్యంతో తిరిగి రాయడాన్ని పేరడీ అంటారు. పరిహాస దృష్టి ప్రధానంగా ఉండాలి. తెలుగులో వినుకొండ వల్లభరాయుడు రాసిన క్రీడాభిరామంలో మొదటిసారిగా పేరడీల క్షణాలు కన్పిస్తాయి. కాకతీయుల నాటి ఏకశిలా నగరంలోని సమస్త పౌర జీవితాన్ని 'సెల్యులాయిడ్' పై చూపిన హాస్య అధిక్షేప సాంఘిక కావ్యం క్రీడాభిరామం. ఇది తెలుగులో తొలి కల్పిత కావ్యం కూడా. కాసల్నాటి గోవింద మంచన శర్మ, టిట్టిభసెట్టి అనే ఇద్దరు యువ మిత్రులు సూర్యోదయం నుండి సర్యాస్తమయం వరకు ఓరుగల్లు నగరంలో చూసిన వింతలు, విశేషాలు వినోదాలను సుందరంగా చిత్రించిన కావ్యం.

ప్రశ్నలు :

(1) దేనిని పేరడీ అంటారు ?

(2) తెలుగులో మొదటిగా ఏ గ్రంథంలో పేరడీ లక్షణాలు కన్పిస్తాయి ?

(3) క్రీడాభిరామాన్ని రచించిందెవరు ?

(4) ఏ నగరానికి చెందిన పౌర జీవితం క్రీడాభిరామంలో వర్ణించారు ?

(5) తెలుగులో తొలి కల్పిత కావ్య ఏది ?

XV. ఈ క్రింది వానిలో **ఐదింటికి** ఏక వాక్య సమాధానాలు రాయండి. 5 × 1 = 5

(1) నన్నయ సమకాలీన కవులెవరు ?

(2) వజ్రాయుధం దేనితో తయారయ్యింది ?

(3) చదువని వాడు ఏమవుతాడు ?

(4) విష్ణుభక్తి లేనివాడు ఎవరితో సమానం ?

(5) వివేక భ్రష్టుల గతిని ఏ నదితో పోల్చారు ?

(6) గురజాడ మొదటి ఆంగ్ల రచన ఏది ?

(7) జాషువా జన్మించిన సంవత్సరం ఏది ?

(8) అజ్ఞాతంగా నివసిస్తూ త్యాగం చేసేది ఎవరు ?

XVI. ఈ క్రింది వానిలో **ఐదింటికి** ఏక పద-వాక్య సమాధానాలు వ్రాయండి. 5 × 1 = 5

(1) సుదర్శన మహారాజు ఏ పట్టణాన్ని పరిపాలించాడు ?

(2) లోకమందు హితులు ఎవరు ?

(3) పుట్టి నేర్చికొనెనో, పుట్టక నేర్చికొనెనో అను మాటలు ఏ గ్రంథంలోనివి ?

(4) తంజావూరులో రామచంద్ర చేసిన ఉద్యోగం ఏమిటి ?

(5) బసవ పురాణంలో ఎంతమంది భక్తుల కథలు ఉన్నాయి ?

(6) బెజవాడను బ్లేజ్‌వాడగా చమత్కరించిన వారెవరు ?

(7) 'దేశభాషలందు తెలుగు లెస్స' అన్నది ఎవరు ?

(8) తెలుగు వర్ణమాలలోని అక్షరాలు ఎన్ని ?